తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 22 సంచిక : 365 | గురువారం డిసెంబర్ 12 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


బన్నీ నా బంగారం : రాజేంద్రప్రసాద్



8 లో..

ఇదండీ..కబురు..





## వరంగల్ నగరాభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయండి

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 11

వరంగల్ నగరాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో మంత్రి కొండా సురేఖ , సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇటీవల వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పలు హామీలు ఇచ్చారని తెలిపారు. నగరంలో అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని, నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. వరంగల్ నగర రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా నిర్మాణం చేయాలన్నారు. ఇందుకు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. భద్రకాళి చెరువు శుద్ధీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు.

# సివిల్స్ మెయిన్స్ లో సత్తా చాటిన రాజీవ్ సివిల్స్ స్టూడెంట్స్..

## - సీఎం రేవంత్ రెడ్డి హర్షం



కబురు, హైదరాబాద్ డిసెంబర్ 11

యూనియన్ పబ్లిక్ సర్వీసు మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. రాష్ట్రానికి చెందిన విద్యార్థులను ప్రోత్సహించాలని, వారికి కొంత ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి కృషికి తోడ్పాటు అందించవచ్చునే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వారికి సాయంగా ఉపయోగపడింది. ఇంటర్వ్యూకు ప్రిపేర్ కావడానికి లక్ష సాయం ఇవ్వనున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది.

**మెయిన్స్‌లో క్వాలిఫై అయింది వీరే...**

వరంగల్ - ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి

ఖమ్మం - నల్లమల సాయికుమార్, బానోతు నాగ రాజా నాయక్

మేడ్చల్ - కదారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి

మెదక్ - కుమ్మరి శ్రవణ్ కుమార్

రంగారెడ్డి - మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ

మహబూబాబాద్ - బెస్త ప్రియాంజలి

సిద్ధిపేట - నరిగె స్వామి

నాగర్‌కర్నూలు - గోకమల్ల అంజనేయులు

ఆదిలాబాద్ - ఆర్. ప్రమోద్ కుమార్

వికారాబాద్ - బి. ప్రహ్లాద్

జగిత్యాల - బురుగుపెల్లి నీరజ్ కుమార్

కొత్తగూడెం - జస్వంత్ కుమార్

అసిఫాబాద్ - రామ్టెంకి సుధాకర్

## కేటీఆర్ వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు:

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 11

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలను అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ తరగతులను బీఆర్ఎస్ బాయ్ కాట్ చేయడం సరికాదన్నారు. అన్నింటికి రాజకీయ రంగు పులమడం మంచిది కాదని దుయ్యబట్టారు. ఇవాళ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ తరగతుల సందర్భంగా ఓ మీడియా చానల్ తో మాట్లాడిన ఉత్తమ్.. రాజీవ్ గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహం తొలిగించే అవకాశం బీఆర్ఎస్ కు రాదన్నారు. ఈ రాష్ట్రంలో మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ, కౌన్సిల్ ప్రజాస్వామ్యానికి దేవాలయాల వంటివని నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

2 లో





## సీఎం రేవంత్ మార్చాల్సింది విగ్రహాలు కాదు ప్రజల బతుకులు

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 11

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. మార్చాల్సింది విగ్రహాలు కాదు..ప్రజల బతుకలని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఏనాడు తెలంగాణ అని అనలేదు.. ఉద్యమంలో పాల్గొనలేదన్నారు. రాజీనామా చేయలేదన్నారు. రేవంత్ తెలంగాణ ద్రోహి అని మండిపడ్డారు. తెలంగాణ వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్ అని అన్నారు హరీశ్ . గ్రామాల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను రేవంత్ రెడ్డి ఇప్పుడు తొలగిస్తారా..? అని ప్రశ్నించారు.

02

## భారాస తలచుకుంటే రాజీవ్, ఇందిర విగ్రహాలుండేవా?

### - రాహుల్‌కు కేటీఆర్ లేఖ



కబురు, హైదరాబాద్ డిసెంబర్ 11

భారాస తలచుకుంటే రాజీవ్‌గాంధీ పేర్లు, ఇందిరాగాంధీ విగ్రహాలు ఉండేవా ల అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. "తెలంగాణ బతుకు ఛిద్రం అవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా గ్యారంటీలకు దిక్కులేదు.. హామీలకు పత్తాలేదు, డిక్లరేషన్‌కు అడ్రస్ లేదు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతల నుంచి ఆడబిడ్డల వరకు అందరూ బాధితులే. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామికవర్గం వరకు అందరూ వంచితులే. ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటింటా నిర్బంధం.. సకల రంగాల్లో సంక్షోభం. పదేళ్లలో పేదల బతుకులు మార్చాం తప్ప.. పేర్లు మార్చలేదు. భారాస తలచుకుంటే రాజీవ్ పేర్లు, ఇందిరా విగ్రహాలు ఉండేవా నీచ సంస్కృతికి సీఎం ఫుల్‌స్టాప్ పెట్టకపోతే జరగబోయేది అదే" అని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.




## మంచు ఫ్యామిలీ ఫైట్: తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు ఊరట

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 11


ప్రముఖ నటుడు మోహన్ బాబుకు తెలంగాణ హై కోర్టులో ఊరట దక్కింది. 2024, డిసెంబర్ 24వ తేదీ వరకు మోహన్ బాబు రాచకొండ పోలీసుల ముందు విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదని చెప్పింది. కాగా, ఫ్యామిలీ గొడవలు, జర్నలిస్టులపై దాడి నేపథ్యంలో రాచకొండ పోలీసులు మోహన్ బాబుకు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

2 లో

## హైకోర్టును ఆశ్రయించిన నటుడు అల్లు అర్జున్



02



మిగతాది 2లో

## మూడేళ్లలో తెలంగాణలో 64 వేల డ్రైవింగ్ లైసెన్సులు రద్దు

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 11

తెలంగాణ వ్యాప్తంగా గత మూడేండ్లలో 64,083 డ్రైవింగ్ లైసెన్స్‌లను ఆర్టీఏ అధికారులు రద్దుచేశారు. 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి 31 వరకు 14 , 220, 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు 30, 638, 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు 19, 225 డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దయ్యాయి. తాజాగా, 2024 ఏప్రిల్ 1 నుంచి 2024 నవంబర్ 30 వరకు 10 వేల 113 లైసెన్స్ లను క్యాన్సిల్‌చేస్తూ రవాణా శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు ఊరట

మొదటిపేజీ తరువాయి

2024, డిసెంబర్ 11వ తేదీ ఉదయం విచారణకు హాజరు కావాలని మోహన్ బాబును ఆదేశించారు పోలీసులు. ఈ క్రమంలో రాచకొండ పోలీసుల నోటీసులను మోహన్ బాబు హై కోర్టులో సవాల్ చేశారు. నోటీసులపై స్టే ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను 2024, డిసెంబర్ 11వ తేదీన జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి విచారించారు.ఈ సందర్భంగా రాచకొండ పోలీసుల నోటీసులపై ఈ నెల 24వ తేదీ వరకు స్టే విధించారు. విచారణ సందర్భంగా జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గొడవ మోహన్‌బాబు కుటుంబ వ్యవహారమని.. పోలీసులు ఆయన ఇంటి దగ్గర నిఘా పెట్టాలని సూచించారు. ప్రతి 2 గంటలకోసారి మోహన్‌బాబు ఇంటిని పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం మోహన్ బాబు పిటిషన్ పై తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేశారు. కాగా, మంచు ఫ్యామిలీ వార్ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు టాలీవుడ్ ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన విషయం తెలిసిందే. ఒకరిపై ఒకరు కేసులు, దాడులకు దిగడంతో మంచు ఫ్యామిలీ గత నాలుగు రోజులుగా సోషల్ మీడియా, మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. మంగళవారం (డిసెంబర్ 10) హైదరాబాద్ శివారు జల్ పల్లిలోని మోహన్ బాబు నివాసం వద్ద చోటు హైడ్రామా చోటు చేసుకుంది. తండ్రి మోహన్ బాబు ఇంటికి ఆయన కుమారుడు మనోజ్ వెళ్లగా సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో మనోజ్ గేట్లు తోసుకుని బలవంతంగా మోహన్ బాబు ఇంట్లోకి వెళ్లాడు. ఈ క్రమంలో మోహన్ బాబు నివాసం వద్ద హై టెన్షన్ నెలకొంది. ఈ పరిణామాలతో తీవ్ర ఆగ్రహానికి గురైన మోహన్ బాబు.. తన ఇంటి వద్ద జరుగుతోన్న పరిస్థితులను కవరేజ్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగాడు. ఏకంగా జర్నలిస్టుల చేతిలో మైకును లాక్కునే వారిపైనే దాడి చేశాడు. ఫ్యామిలీ ఇష్యూ, మీడియాపై దాడి చేయడంతో రాచకొండ పోలీసులు మోహన్ బాబుపై సీరియస్ అయ్యారు. మంచు ఫ్యామిలీ లొల్లి మరింత ముదరటంతో విచారణకు హాజరు కావాలంటూ మంచు మోహన్ బాబు, మనోజ్, విష్ణుకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల ఆదేశాల మేరకు బుధవారం (డిసెంబర్ 11) మనోజ్ విచారణకు హాజరు కాగా.. మోహన్ బాబు, విష్ణు పోలీసుల ఎదుట హాజరు కాలేదు. ఈ క్రమంలోనే పోలీసుల నోటీసులను మోహన్ బాబు కోర్టులో సవాల్ చేయగా.. న్యాయస్థానంలో డైలాగ్ కింగ్ కు స్వల్ప ఊరట దక్కింది.

## సంపాదకీయం

# అసమ్మతి... అనైక్యత...



ఆరు నెలల క్రితం లోక్‌సభ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించిన ప్రతిపక్ష 'ఇండియా' కూటమి అనతికాలంలోనే నాలుగు రోడ్ల కూడలిలో దిక్కుతోచని పరిస్థితిలో పడినట్టు కనిపిస్తోంది. జార?ండ్, జమ్ము – కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుబాటలో పయనించినా, హర్యానా, మహారాష్ట్రల్లో ఎదురైన దిగ్భ్రాంతికరమైన పరాజయాలు ఇప్పుడు కూటమి భాగస్వామ్యపక్షాల మధ్య విభేదాల కుంపటిని రాజేస్తున్నాయి.హర్యానా ఎన్నికల్లో మితిమీరిన ఆత్మవిశ్వాసంతో చేజేతులా కాంగ్రెస్ ఓటమి కొనితెచ్చుకుంటే, మహారాష్ట్రలో మహావికాస్ ఆఘాడీ (ఎంవీఏ) సోదిలో లేకుండా పోవడమూ స్వయంకృతమేనన్న భావన అసమ్మతిని పెంచింది. ఖర్గే సారథ్యంలోని 'ఇండియా' కూటమిలో ప్రధానపాత్ర కాంగ్రెస్‌దే గనక మహారాష్ట్రలో దెబ్బతో అనూహ్యంగా నాయకత్వ మార్పు అంశం తెర మీదకొచ్చింది. సారథ్యానికి సిద్ధమంటూ మమత ముందుకు రావడంతో కథ మలుపు తిరిగింది.కూటమి ఆశించిన ఫలితాలు రావడం లేదన్న అసంతృప్తి పెరుగుతున్న పరిస్థితుల్లో అసలీ కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పోషించినదే మమతా బెనర్జీ గనక ఇప్పుడీ కూటమికి ఆమే సారథ్యం వహించాలనీ, అందుకామె సిద్ధంగా ఉన్నారనీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ ముందుగా గళం విప్పారు. ఆ తర్వాత కొద్ది రోజులకే దీదీ ఓ ఇంటర్వ్యూ ఇస్తూ, 'కూటమిని వారు నడిపించ లేకపోతే, నేనే నడిపిస్తాను' అని కుండబద్దలు కొట్టేశారు.బెంగాల్‌ను వీడకుండా,అక్కడ నుంచే కూటమి సాఫీగా నడిచేలా చేస్తాననీ వ్యాఖ్యానించారు. దానికి కొనసాగింపుగా జాతీయవాద కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అగ్రనేత శరద్ పవార్ సైతం జాతీయ నేతగా మమత సమర్థురాలనడంతో తేనెతుట్టె కదిలింది. కూటమిలోని లుకలుకలు, కాంగ్రెస్ పట్ల ఇతర భాగస్వామ్య పక్షాల అసంతృప్తి, అసమ్మతి స్వరాలు బయటపడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), అలాగే రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ సహా పలువురు కోరస్ కలపడంతో విషయం వీధికెక్కింది. సీపీఐ సైతం సీట్ల సర్దుబాటులో వామపక్షాలకు కూటమి చోటివ్వడం లేదంటూ, కాంగ్రెస్ ఆత్మశోధన చేసుకోవాలనేశారు.నిజానికి, ఈ ఏటి లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమికి కొంత ఊపు వచ్చినా, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బలతో అంతా నీరుగారింది. ఆ మధ్య హర్యానాలో దెబ్బ తినడమే కాక, తాజా మహారాష్ట్ర ఎన్నికల్లో కూటమి తుడిచిపెట్టుకుపోవడం అశనిపాతమైంది. ఆశలు క్షీణించడంతో హస్తం పార్టీ సారథ్యంపై అసమ్మతి స్వరం పెరిగింది. ఆ మాటకొస్తే తృణ మూల్ చాన్నాళ్ళుగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటోంది. ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదు సరికదా పార్లమెంట్ సమావేశాల్లోనూ అంటీముట్టని వైఖరి. ఇటీవల ఎస్పీది సైతం అదే ధోరణి. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో హస్తం పార్టీతో కలవడానికి ఇష్టపడకపోగా, పార్లమెంట్‌లో రాహుల్ ముందుండి నడుపుతున్న అదానీ వ్యతిరేక నిరసన ప్రదర్శనల్లోనూ తృణమూల్ లానే పాలు పంచు కోవట్లేదు.ఇది చాలదన్నట్టు రానున్న ఢిల్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తున్నట్టు ఆప్ ప్రకటించింది. అభ్యర్థుల పేర్లు విడతల వారీగా విడుదల చేసేస్తూ, చర్చలకు తావు లేకుండా చేసేసింది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలనీ, ప్రతిపక్ష ఐక్యతకు చర్యలు ఆలోచించాలనీ శివ సేన (ఉద్ధవ్ బాల్‌ఠాక్రే) పేర్కొన్నదంటే వ్యవహారం ఎందాకా వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. మల్లికార్జున్ ఖర్గే సారథ్యంలోని కాంగ్రెస్ శైలిపై అసంతృప్తి బాహాటమవుతున్న వేళ... ప్రతిపక్ష కూటమి భవిష్యత్ నేత ఎవరు, భవిష్యత్ దిశ ఏమిటన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కూటమిని దీదీ నడిపితే అభ్యంతరం లేదంటూనే, ఈ బీజేపీ వ్యతిరేక కూటమిలో పలువురు సీని యర్ నేతలు ఉన్నందున కూర్చొని చర్చించి, ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోవాలంటూ ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఇప్పటికే సన్నాయి నొక్కులు నొక్కారు. అసలు బీజేపీయేతర ప్రతిపక్షాలన్నీ కలసి 'ఇండియా' కూటమిగా జట్టు కట్టినా, వాటికి సరైన సైద్ధాంతిక భూమికే కాదు... నేటికీ సమ న్వయ సంఘం, ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక, భవిష్యత్ మార్గదర్శనం లాంటివేమీ లేవు. అందు కోసం గడచిన ఏణ్ణర్థం పైగా ప్రత్యేకించి కసరత్తులు చేసిన దాఖలాలూ లేవు.నిన్నగాక మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఎంవీఏ గొడుగు కింద అందరూ కలసి పోటీ చేసినా... బాబ్రీ మసీదు కూల్చివేతను శివసేన (యుబీటీ) నేత ఒకరు సమర్థించడంతో యూపీలో ముస్లిమ్ ఓట్లపై ఆధార పడ్డ ఎస్పీ తాజాగా ఎంవీఏ నుంచి బయటకొచ్చేసింది. దీన్నిబట్టి ఎన్నికల కోసం కలవడమే తప్ప 'ఇండియా' పక్షాల మధ్య సహాయ సహకారాలే కాదు సమన్వయం కూడా లేదన్నది స్పష్టం.కాంగ్రెస్‌కు కానీ, కూటమికి కానీ సారథ్య బాధ్యతలు తీసుకోకున్నా చక్రం తిప్పడంలో ముందున్న రాహుల్ పరివారానికి ఇప్పుడిది కొత్త పరీక్ష. పార్లమెంట్‌లో సోనియా, రాహుల్, తాజాగా గెలిచొచ్చిన ప్రియాంక – ముగ్గురున్నా కూటమికి బలిమి చేకూరుతున్న దాఖలాలు లేవు.పెద్దన్న పాత్రలో అత్యుత్సాహం చూపుతున్న హస్తం పార్టీ కార్యకర్తలకు కానీ, ఇతర పార్టీలకు కానీ స్ఫూర్తినివ్వడంలో పదే పదే విఫలమవుతోంది. ఇకనైనా సాటిపక్షాల మాటలకు అది చెవి ఒగ్గాలి. పరస్పర గౌరవంతో అందరినీ కలుపుకొనిపోవాలి. తాజా గందరగోళంతో త్వరలోనే 'ఇండియా' కూటమి విచ్ఛిన్నమవడం ఖాయమని బీజేపీ జోస్యం చెబుతోంది.కాషాయపార్టీపై సమైక్యంగా పోరు సాగించడమే ధ్యేయంగా పురుడు పోసుకున్న ప్రతిపక్ష కూటమి ఇలా అనైక్యతా రాగం ఆలపిస్తూ పోతే చివరకు అదే జరుగుతుంది. నాయకత్వచర్చ చివరకు కూటమి ఎన్నికల అజెండాపై కారుమబ్బుల్ని కమ్మేస్తేనే కష్టం. అధికారపక్ష అంచనా తప్పు అని నిరూపించాల్సిన బాధ్యత పూర్తిగా ప్రతిపక్షాలదే!

# సీఎం రేవంత్ మార్చాల్సింది విగ్రహాలు కాదు ప్రజల బతుకులు

మొదటిపేజీ తరువాయి

2015 జూన్ 2న సంగారెడ్డి కలెక్టరేట్ లో మొదటి సారి అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టామన్నారు హరీశ్ రావు. 2023 జూన్ 22 న నాడు సెక్రటేరియట్ దగ్గర కేసీఆర్ తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. తెలంగాణలో ఉన్న తెలుగుతల్లి విగ్రహాన్ని ఎవరైనా మార్చారా అని ప్రశ్నించారు.కేసీఆర్ 2001లో పార్టీ పెట్టకపోతే తెలంగాణ వచ్చేది కాదన్నారు హరీశ్ రావు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని విమర్శించారు. 2004 నుంచి 2009 వరకు తమతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. జూన్ 2 లేదన్నారు హరీశ్ రావు.

# మూడేళ్లలో తెలంగాణలో 64 వేల డ్రైవింగ్ లైసెన్సులు రద్దు

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఏటా రద్దయ్యే లైసెన్స్‌లలో 70 శాతం వరకు డ్రంక్ అండ్‌డ్రైవ్‌కేసులే ఉంటున్నాయని ఆర్టీఏ ఆఫీసర్లు చెప్తున్నారు. మందుతాగి మొదటిసారి పట్టుబడితే ఫైన్లతో సరిపెడ్తున్న అధికారులు, రెండోసారి, మూడోసారి పట్టుబడితే మాత్రం డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేస్తున్నారు. కానీ టెక్నికల్ సమస్యలకు తోడు స్టాఫ్‌పై ఇతర పని ఒత్తిడి వల్ల డ్రైవింగ్ లైసెన్స్‌ల క్యాన్సిల్‌పై సత్వర నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామని రవాణా శాఖ అధికారులు చెప్తున్నారు. ఇకపై ప్రతి 6 నెలలు లేదంటే 3 నెలలకోసారి ఎప్పటికప్పుడు వచ్చిన సిఫారసుల ఆధారంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

# కేటీఆర్ వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

దీనికోసం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఒక పద్ధతి ప్రకారం ప్రవర్తించాలన్నారు. రానురాను ఈ వ్యవస్థల పట్ల గౌరవం తగ్గుతున్నదని సభ్యులు హాజరు, సభలు సాగుతున్న రోజులు తగ్గుతున్నాయని ఇది మంచి పరిణామం కాదన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఇంత స్థాయిలో మిగిలింది మన దేశంలోనేనని దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన నటుడు అల్లు అర్జున్

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్:**

నటుడు అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. ఈనెల 4న రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప–2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా.. బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 105, 118 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చిన సమయంలో భద్రతాపరంగా జాగ్రత్తలు తీసుకోనందుకు థియేటర్ యాజమాన్యంపై కూడా వివిధ సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఇప్పటికే ముగ్గురిని అరెస్టు చేశారు. తనపై చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ అల్లు అర్జున్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

**హైదరాబాద్, డిసెంబర్11**

గ్రూప్– 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040–23542185 లేదా 040–23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ–మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్–2 ఎగ్జామ్ లో భాగంగా%ా%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్–1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్–2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్–2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

# కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

- అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు
- బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
- తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

**హైదరాబాద్, డిసెంబర్11**

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# అమెరికాతో అదానీ పోర్ట్స్ రుణ ఒప్పందం ఉపసంహరణ

**553 మిలియన్ డాలర్ల ఒప్పందం వెనక్కి**

**న్యూఢిల్లీ, డిసెంబర్11 :**

అమెరికా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)తో కుదుర్చుకున్న 553 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని భారత బిలియనీర్ అదానీకి చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీఎస్‌ఈజడ్) లిమిటెడ్ ఉపసంహరించుకుంది. శ్రీలంక రాజధాని కొలంబోలో ఓడ రేవు అభివృద్ధికి గాను ఈ రుణం ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, ఇప్పుడీ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గినట్టు సోమవారం రాత్రి ఏపీఎస్‌ఈజడ్ ఫైలింగ్‌ను బట్టి తెలిసింది. రుణ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గిన నేపథ్యంలో కంపెనీ తన ఆదాయం, ఇతర మూలాల నుంచి వచ్చిన డబ్బు, మూలధనం నుంచి ఖర్చు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. కాగా, అదానీపై ఇటీవల అమెరికాలో తీవ్ర అభియోగాలు నమోదయ్యాయి. సోలార్ ప్రాజెక్టుల కోసం భారత్‌లో ప్రభుత్వ అధికారులకు ముడుపులు ఇచ్చేందుకు అమెరికాలోని పెట్టుబడిదారుల నుంచి 265 మిలియన్ డాలర్లు సేకరించినట్టు కేసు నమోదైంది. అయితే, అమెరికా ఆరోపణలను అదానీ గ్రూప్ కొట్టిపడేసింది. అదానీ ప్రస్తుతం ఆసియా కుబేరుల్లో రెండోస్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ తొలి స్థానంలో కొనసాగుతున్నారు.

కబురు KABURU TELUGU DAILY

గురువారం డిసెంబర్ 12 2024

# నేడు గోరక్ష మహాప్రదయాత్ర



కబురు న్యూస్,నిజామాబాద్ ప్రెస్ క్లబ్,డిసెంబర్ 11:
గోరక్షణ,భూ రక్షణ,పర్యావరణ రక్షణ కోసం అఖిల భారత గో సేవ ఫౌండేషన్ సమితి అధ్యక్షుడు బాలకృష్ణ గురుస్వామి తన బృందంతో కాశీ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర 12వ తేదీన నిజామాబాద్ నగరానికి చేరుకుంటుందని కార్యక్రమ సమన్వయ కార్యకర్త మరాఠా సంతోష్ కుమార్ తెలిపారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం ఉదయం 9గంటల నుంచి నీలకంఠేశ్వరాలయం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని, రైల్వే స్టేషన్ నుంచి శివాజీ విగ్రహం వరకు శోభాయాత్ర కొనసాగుతుందని, గోభక్తులు,అయ్యప్ప భక్తులు,హిందూ బంధువులు తరలిరావాలని కోరారు. గంగాస్థాన్ లోని ఉత్తర తిరుపతి క్షేత్రం వద్ద భారీ సభ నిర్వహిస్తామన్నారు. సమావేశంలో వీరమల్లు సంతోష్,రవీందర్,లాభిశెట్టి శ్రీనివాస్,పాండురంగారావు,కోటగిరి శ్రీనివాస్,దీకొండ దేవేందర్,నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# దత్త జయంతి లో పాల్గొని దత్త కృపను పొందండి..



**- దత్తోపసకులు ఇప్ప కాయల హరిదాసు స్వామి..**

కబురు న్యూస్,నిజామాబాద్ డిసెంబర్ 11 :
ఈ నెల 15న వినాయక నగర్ షిరిడి సాయి నగర్ 4 శ్రీ సద్గురు దామము ధార్మిక సేవా సంస్థ శ్రీ అనఘాదేవి సహిత దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు దత్తోపసకులు ఇప్ప కాయల హరిదాస్ స్వామీజీ పేర్కొన్నారు.ఎవరికి ఎలాంటి బాధలు ఉన్నా దత్త జయంతి రోజున దత్తాత్రేయుని నిష్టతో భక్తితో పూజిస్తే సకల దోషాలు తొలిగిపోయి సంతోషంగా ఉంటారని ఆ దత్తాత్రేయుని కృప ప్రతి ఒక్కరి పై ఉంటుందని ఆయన అన్నారు.15వ తేదీ దత్త పౌర్ణమి పురస్కరించుకొని తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు ఆలయ ఆవరణలో భక్తులకు హెూమ కార్యక్రమాలతో పాటు,సామూహిక కుంకుమార్చన, ఉదయం స్వామివారికి అభిషేక అన్నదాన కార్యక్రమాలు,కార్యక్రమాలు సైతం నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనదలుచుకునే వారు అన్నదాన కార్యక్రమంలో దాతలు ఎవరైనా విరాళాలు అందించడానికి ముందుకు వస్తే నేరుగా ఆలయానికి వచ్చి రసీదు పొందవచ్చు అని ఆయన సూచించారు.

# జర్నలిస్టుపై దాడి చేసిన సినీనటుడు మోహన్ బాబును అరెస్ట్ చేయాలి




కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 11:
జర్నలిస్టుపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతడ్పుల రామకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్ జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటి వద్ద న్యూస్ కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలని, జర్నలిస్టులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు పంచరెడ్డి శ్రీకాంత్, ధనుంజయ్, ఆంజనేయులు, గోవిందరాజు, వెంకటేశ్, సతీశ్, రవిచరణ్, శ్రీనివాస్, బాలకృష్ణ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన డిఎల్పిఓ

కబురు న్యూస్ బాన్సువాడ, డిసెంబర్ 11

బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్న తీరును డిఎల్పిఓ నాగరాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో బషీరుద్దిన్, ఎంపీఓ సత్యనారాయణరెడ్డి, పంచాయితీ కార్యదర్శి నర్సింలు, స్థానిక నాయకులు వీరేశం తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో బిజెపి పార్టీని నడిపించే నాయకుడు ఎవరు....

**- స్థానిక నాయకునికి పార్టీ పగ్గాలిస్తేనే పార్టీకి భవిష్యత్తు**

కబురు న్యూస్, బాన్సువాడ డిసెంబర్ 11

బాన్సువాడ నియోజకవర్గంలో బిజెపి పార్టీని ముందుండి నడిపించేందుకు స్థానిక నాయకులకే పార్టీ బాధ్యతలు అప్పగిస్తే క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలపడుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కూడా కార్యకర్తలు నాయకులు సభ్యత్వ నమోదు చేపట్టడంలో ఆసక్తి కనబరచకపోవడంతో నియోజకవర్గంలో కేవలం 13 వేల పైచిలుకు సభ్యత్వాలు నమోదు చేయడం పట్ల పార్టీ అధిష్టానం కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి నియోజకవర్గము నుండి అత్యధిక ఓట్లు సాధించిన, ఓట్లను కాపాడుకునే ప్రయత్నం పార్టీ చేయకపోవడం పట్ల పార్టీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు బిజెపి పార్టీ ఎటువంటి కార్యక్రమాలు చేయకపోవడం పట్ల ప్రజలు అసహన వ్యక్తం చేయడం కాకుండా, ప్రజా సమస్యల పట్ల పార్టీ ముందుండి పోరాడితేనే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా పనిచేయాలి..**

నియోజకవర్గంలో ప్రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, బాన్సువాడ మున్సిపాలిటిపై బీజేపీ జెండా ఎగురవేయాలంటే ఇప్పటినుండి నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాల్సి ఉన్నప్పటికీ, కేవలం ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ కాలయాపనా చేయడం పట్ల బిజెపి పార్టీపై ఉన్న అభిమానం కాస్త తక్కువవుతుంది. నియోజకవర్గానికి చెందిన స్థానిక నాయకునికే పార్టీ అధిష్టానం ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినట్లయితే ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలలో నూతన జోష్ ఏర్పడడమే కాకుండా స్థానిక నాయకుని ప్రజలు ఆదరించి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎండల లక్ష్మీనారాయణ చివరి నిమిషంలో టికెట్ దక్కించుకొని పోటీ చేసి బాన్సువాడ ప్రజల ఆశీర్వాదాన్ని పొందలేకపోయారు.స్థానిక సమస్యల పట్ల, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై ఎన్నికల ప్రచారంలో చేసిన అవినీతి ఆరోపణలు రుజువు చేయకపోవడంతో ప్రజలు కేవలం రాజకీయ పార్టీల నాయకులు ఆరోపాలను ఎన్నికల సమయంలోనే తమ ప్రచార అస్త్రాలుగా వాడుకుంటారని ఎన్నికల తర్వాత అందరూ ఒక్కటేనని అభిప్రాయం పడుతున్నారు. ఇటీవల అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభకు కార్యకర్తలు అనుకున్నంత స్థాయిలో కార్యకర్తలు రాకపోవడంతో నాయకుడు లేని లోటు స్పష్టంగా కనపడుతుంది. ఇప్పటికైనా బాన్సువాడ నియోజకవర్గంలో బిజెపి పార్టీ క్షేత్రస్థాయిలో బలపడాలంటే స్థానిక నాయకునికి పార్టీ పగ్గాలు అప్పగించినట్లయితే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గపై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు ప్రజలు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# బోధన్ డివిజన్ లో భారీగా ఆల్ఫ్రాజులం పట్టివేత...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్11..
మహారాష్ట్రలోని అహ్మద్ నగర్ నుండి బాన్సువాడ మీదుగా తరలిస్తున్న ఆల్ఫ్రాజులం మత్తు పదార్థాన్ని వర్ని వద్ద రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఆల్ఫ్రాజులం తరలిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నాలుగు కిలోల 33 గ్రాముల ఆల్ఫ్రాజులం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బోధన్ సర్కిల్ పరిధిలోని ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు వివరాలు వెల్లడించారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాలపై కట్టు దిట్టమైన నిఘాను ఏర్పాటు చేశామని అట్టి నిఘాలో భాగంగా మహారాష్ట్ర నుండి భారీగా ఆల్ఫ్రాజులంను తరలిస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం మేరకు సిద్దిపేట్ ప్రాంతానికి చెందిన నరసింహులు గౌడ్, నవీన్ గౌడ్, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా హాయ్మత్ నగర్ కి చెందిన యాదగిరి లు ముగ్గురు కలిసి ఆల్ఫ్రాజులంను మారుతి సుజుకి వాహనంలో బాన్సువాడ నుండి వర్ని మీదుగా బోధన్ వైపు తరలిస్తున్న వారిని పట్టుకున్నామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఆల్ఫ్రాజులం విలువ సుమారు 43 లక్షల 33 వేల విలువ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఇన్స్పెక్టర్ స్వప్న, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు. సీఐ పవన్ గౌడ్ బృందం ఉన్నారు.



# రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఈగ సంజీవరెడ్డి

కబురు న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 11:

తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలను బుధవారం ప్రకటించారు.ఎన్నికలు జరిగిన తర్వాత కోర్టు ఆదేశానుసారం ఎన్నికల ఫలితాలను నిలిపివేయడం జరిగింది.కోర్టు ఆదేశానుసారం బుధవారం ఓట్లు లెక్కింపు జరుపగా మాజీ పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానల్ ఘన విజయం సాధించింది.ఈ ప్యానల్లో నిజామాబాదు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే ఈసి సభ్యులుగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అంద్యాల లింగన్న కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లాకు చెందిన ఇద్దరు ఏకగ్రీవంగా రాష్ట్ర ఒలంపిక్ సంఘంలో ఎంపిక కావడం పట్ల జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సంఘం,జిల్లాకు చెందిన క్రీడా సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.



ఈగ సంజీవ రెడ్డి ( ఉపాధ్యక్షులు )



అంద్యాల లింగన్న (ఈ సి సభ్యులు )

# మీసాల సుధాకర్ రావుని సన్మానించిన ఎస్సెస్సి మిత్రబృందం

కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 11 :

నిజామాబాద్ నగరంలోని బాపూజీ వచనాలయ ఎన్నికలల్లో ప్రధాన కార్యదర్శి గా గెలుపొందిన మీసాల సుధాకర్ ను మాణిక్ భవన్ స్కూల్ 1976 - 1977 చిన్ననాటి మిత్రులు మొటూరి మురళి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసి సుధాకర్ ని సన్మానించారు.ఈ సందర్భంగా మీసాల సుధాకర్ మాట్లాడుతూ, చిన్ననాటి నుండి కలసి మెలిసి ఉంటూ ప్రజా క్షేత్రం లో పేరు సంపాదించాలని ఆలోచనతో సేవ కార్యక్రమాలు చేయాలని ఆలోచనతో బాపూజీ వచనలయ ఎన్నికలలో పోటీ చేయడం జరిగిందన్నారు.ఈ ఎన్నికలలో పరోక్షంగా,ప్రతేక్షంగా నాకు నా మిత్రులు సహకరించడం దాంట్లో నేను గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో ఇదే విధమైన సహకారం అందించాలని చిన్ననాటి మిత్రులని కోరుతున్నానన్నారు.ఈ కార్యక్రమం లో నరేందర్, బాలరాజ్, మిత్రులు పాల్గొన్నారు





కబురు KABURU TELUGU DAILY
గురువారం డిసెంబర్ 12 2024

# నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి






**- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి,సీఎస్ శాంతికుమారి దిశానిర్దేశం...**
**- గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష...**

కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,డిసెంబర్ 11:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వే, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొలివిడతగా ప్రస్తుతం రాష్ట్రంలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్నక్రమంలో స్థానికంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా, సర్వేకు వినియోగిస్తున్న మొబైల్ యాప్ లో ఇంకనూ ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందా? అని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క దరఖాస్తుదారుడు మినహాయించబడకుండా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని, 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, ఐదుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించి మొబైల్ యాప్ వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పరిపూర్ణమైన అవగాహన కోసం జిల్లా, మండల స్థాయిలలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి సర్వే జరిపేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ,గడువులోపు పూర్తి చేయాలన్నారు. సర్వేకు వెళ్ళడానికి కనీసం ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఎక్కడికక్కడ ఇందిరమ్మ కమిటీలను సైతం సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,నిజామాబాద్ జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 3.20 కుటుంబాలు దరఖాస్తులు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. తదనుగుణంగా ఇప్పటికే జిల్లాలో 680 మంది సర్వేయర్లను ఏర్పాటు చేసి, 5800 కుటుంబాల వివరాలను సర్వే ద్వారా సేకరించడం పూర్తయ్యిందని వివరించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలోని జక్రాన్పల్లి మండలం మాదాపూర్, ఆర్మూర్ మున్సిపాలిటీలో ఒక వార్డులో ప్రయోగాత్మకంగా సర్వే కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ పరిధిలో సర్వేయర్లను అదనంగా నియమించి, నిర్దిష్ట గడువులోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కాగా, మొబైల్ యాప్ లో ఫోటోలను పీడీఎఫ్ మోడ్ లో అప్లోడ్ చేయడానికి కొంత ఎక్కువ సమయం పడుతున్నందున, దానిని జె.పీ.ఈ.జీ మోడ్ లో మార్చితే బాగుంటుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించగా, ఈ మేరకు మొబైల్ ఆప్ అప్లికేషన్లో మార్పులు చేయిస్తామని మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు.

గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, ఈసారి అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు. ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాల్ లో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.

పరీక్షా ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరిస్తూ, ఈ నెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్ -2 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో మొత్తం 19854 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, 63 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నడుమ పకడ్బందీగా పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రక్రియ కూడా దాదాపుగా పూర్తయ్యిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానం



కబురు న్యూస్ మహమ్మద్ నగర్, డిసెంబర్ 11

జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్ లో మంచి ఆరోగ్యం కోసం మంచి ఆహారం విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో బహుమతి పొందిన సింగీతం ఉన్నత పాఠశాల విద్యార్థులు లోకేష్, అక్షయ్ కుమార్ లను మరియు మహమ్మద్ నగర్ మండల స్థాయిలో జీవ శాస్త్ర ప్రతిభ పాఠవ పరీక్షలో ద్వితీయ స్థానంలో బహుమతి పొందిన సింగీతం ఉన్నత పాఠశాల విద్యార్థిని నిహారిక లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్య బృందం మారుతి, శ్రీనివాస్ వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఒలంపిక్ సంఘం కార్యదర్శికి ఘన సన్మానం



కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 11 :

తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘం కార్యదర్శిగా ఎన్నికైన పి.మల్లారెడ్డిని హైదరాబాద్ ఒలంపిక్ సంఘంలో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి,రాష్ట్ర సైక్లింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత,మల్లారెడ్డి ఒలంపిక్ సంఘం కార్యదర్శిగా ఎన్నికైనందుకు సైక్లింగ్ సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మల్లారెడ్డి రాష్ట్ర సైక్లింగ్ సంఘ అధ్యక్షునిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒలింపిక్ సంఘము మాజీ కార్యదర్శి జగదీష్ యాదవ్,సాఫ్ట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి శోభన్ బాబు,మనోహర్ కుమార్,రంగా రెడ్డి జిల్లా సైక్లింగ్ సంఘము కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 11..




బోధన్ డివిజన్ సాలూర మండలంలోని సాలూర క్యాంప్ గ్రామ శివారులోని బైపాస్ రోడ్డు వద్ద ఓ కారు రెండు బైకులను ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోధన్ వైపు నుంచి మహారాష్ట్ర వైపు వెళ్తున్న కారు సాలూర క్యాంపు బైపాస్ రోడ్డు సమీపంలో ఓ వ్యక్తికి చెందిన బైక్ ను వెనుక నుంచి ఢీ కొట్టింది. అనంతరం ఎదురుగా మహారాష్ట్ర నుంచి వస్తున్న మరో బైక్ ను కారు ఢీ కొట్టింది. దీంతో మహారాష్ట్రలోని బిలోలి తాలూకా దౌలాపూర్ గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పోలీసులు జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మశ్చేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. భాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## ఎడపల్లి మండలంలో సైబర్ మోసం...

కబురు న్యూస్, బోధన్ డిసెంబర్ 11..

బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలంలోని ఠాణాకలన్ గ్రామానికి చెందిన వ్యక్తి సైబర్ మోసానికి గురైనట్లు ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఠాణాకలాన్ గ్రామానికి చెందిన వ్యక్తి పోలీస్ స్టేషన్ కి వచ్చి తన క్రెడిట్ కార్డ్ డిఆక్టివేట్ అవడంతో గూగుల్ లో వెతికి బ్యాంక్ అఫిషియల్ మెయిల్ అనుకొని క్రెడిట్ కార్డు యాక్టివేషన్ కోసం మెసేజ్ చేయగా వాళ్ళు పంపించిన ఒక లింక్ ద్వారా తన అకౌంట్ నుండి దాదాపు 28000 రూపాయలు పోయాయని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. భాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ప్రజలెవరూ ఆన్లైన్ ద్వారా ఎవరైనా తెలియని వ్యక్తులు మీ క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాల కోసం అడిగిన, ఓటీపీ లు అడిగిన చెప్పకుండా ఉండాలని, సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.

# మోహన్ బాబు ను అరెస్టు చేయాలి

**టియుడబ్ల్యూజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు...**

కబురు న్యూస్,హైదారాబాద్,డిసెంబర్ 11 :





మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు గడ్డమీది బాలరాజు డిమాండ్ చేశారు. సినీ నటుడు మోహన్ బాబు విలేకరులపై చేసిన దాడిని ఖండిస్తూ,కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులందరూ కె.పి.హెచ్.బి ఒకటో రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మీడియా స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా సినీ నటుడు మోహన్ బాబు వ్యవహరించాడని అన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయనపై అత్యా యత్నం కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియాపై తరచుగా జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మీడియాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎంఏ కరీమ్,ప్రధాన కార్యదర్శి రంజిత్ ఎడ్ల ,జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యా రెడ్డి,నాయకులు లక్ష్మణ్, హరిబాబు,శశిధర్ పంతులు, శ్రీధర్, హరి,క్రాంతి కుమార్,విష్ణు,సతీష్ నాయుడు,ప్రవీణ్, ఆనంద్ రావు,చంద్రకాంత్,శ్రావణ్,పవన్,మారుతి,హరి కృష్ణ,సముద్రాల కిరణ్,రాము,ధనుంజయ్ చారి,సత్యా,షబ్బీర్ అలీ,నాగరాజు,రెహమాన్,బలరాం,కుత్బుల్లాపూర్ కార్యదర్శి సాయిబాబా,తదితరులు పాల్గొన్నారు. కేసు నమోదునిరసన కార్యక్రమంలో భాగంగా కే.పి.హెచ్.బి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వరరావుకి పిర్యాదు చేసారు. విలేకర్ల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం..తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ డిసెంబర్ 11 కబురు న్యూస్,


సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ -అదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు ..బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రం లో గత కొన్ని రోజులు గా తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష



ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని.. ఎవరు ఆందోళన పడొద్దని ..ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని , ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగావారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు....

# జిల్లా సమాఖ్య సమావేశం

కబురు న్యూస్,కలెక్టరేట్,డిసెంబర్ 11 :



బుధవారం రోజున జిల్లా సమీకృత కార్యాలయము సముదాయములోని డిఆర్డిఏ కార్యాలయంలో జిల్లా సమాఖ్య సమావేశము జరిగింది.ఇట్టి సమావేశంలో డిఆర్డిఓ సాయగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వము జిల్లా సమాఖ్య నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కూడా నిజాంబాద్ జిల్లా కేంద్రంలో ఇట్టి నూతన జిల్లా సమాఖ్య భవన నిర్మాణానికి ఒక ఎకరం స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు.ఈ సంధర్భంగా తమకు నూతన భవన నిర్మాణం కొరకు స్థలము మరియు నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతులకు కృతజ్ఞతలు తెలిపారు. డిఆర్డిఓ మాట్లాడుతూ,మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సంఘాల్లో లేని వారిని సంఘాల్లో చేర్పించాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో సంస్థాగత నిర్మాణము,బ్యాంకు లింకేజీ,శ్రీనిధి,ఫామ్,నాన్ ఫామ్ మండల సమైక్యమరు గ్రామ సమస్యల ఆడిట్ మొదలగు విషయాలపై చర్చించడం జరిగిందన్నారు.ఇట్టి కార్యక్రమంలో డిఆర్డిఓ సాయి గౌడ్, ఎస్ఈఆర్పి అధికారి భారతి, డిపిఎంలు సంధ్యారాణి,సాయిలు,శ్రీనివాస్,మారుతి,శ్రీనిధి ఆర్.ఎం రాందాస్,ఏ.పి.ఎం సరోజిని,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధ,కార్యదర్శి లావణ్య,కోశాధికారి లక్ష్మి మరియు 28 మండల సమాఖ్యల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో గీత బోధన చేయాలి

**శివాజీ సేవా సమితి అధ్యక్షులు లక్ష్మణ రావు...**

కబురు న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 11 :



ప్రతి విద్యాలయంలో భగవద్గీత బోధన తప్పనిసరి చేయాలని ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం భగవద్గీత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఇంటింటా గీత పఠనం అలవర్చుకోవాలని కోరారు.గీత సారం ఆకళింపు చేసుకుంటే, జీవితంలో బాధలే ఉండవన్నారు.సనాతన ధర్మ రక్షణకు, ఇంటింటా గీత బోధన జరగాలని ఆకాంక్షించారు. ఆదిత్య పాఠశాల విద్యార్థుల గీత జిజ్ఞాసను చూసి,ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమ భారతీయ పౌరులుగా ఎదగాలని మార్గ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలం లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులు పంపిణీ

**- సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్**
**- రైతులు పండించిన ప్రతి గింజను కట్టింగ్ లేకుండా కొనుగోలు చేపించే బాధ్యత మీ రాజన్నది**
**- రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్**

కబురు న్యూస్, రామగుండం డిసెంబర్,11:



రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజున వివిధ గ్రామాలకు చెందిన 34 మందికి కళ్యాణ లక్ష్మి , షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ. 34లక్షల 3944 విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పంపిణీ చేసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్.ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలంలో 2వ సారి కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు, 500 కె గ్యాస్, ఇవ్వడం జరిగింది అని అన్నారు
బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన పార్టీ కార్యకర్తలు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే “ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి మోసం చేసి పారిపోయే పార్టీ కాదని ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని రైతు భరోసాను అందిస్తామని సన్నవడ్లకు ఈ సీజన్ నుండే రూపాయల 500 బోనస్ చెల్లీ స్తామని స్పష్టం చేశారు బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని వారన్నారు. అనంతరం లబ్ధిదారులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాలకుర్తి మండల తాసిల్దార్, ఎంపీడీవో,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల విపుల్ గౌడ్ ను సన్మానించిన ఎరాజ్ పల్లి గ్రామస్తులు...



కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 11..
నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల విపుల్ గౌడ్ కు ఎరాజ్ పల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా గెలిచి మొదటిసారి బోధన్ మండలంలోని ఎరాజ్ పల్లికి రావడంతో బుధవారం గ్రామస్తులు ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగౌడ్, యాదగిరి, గంగాసాగర్, భూమన్న, హేమంత్ గౌడ్, భూమన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా జయంతి వేడుకలు...



కబురు న్యూస్, బోధన్ డిసెంబర్ 11..



బోధన్ పట్టణంలోని లయోలా హై స్కూల్ లో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం గీతా జయంతి పురస్కరించుకొని పాఠశాల కరెస్పాండెంట్ సురేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను అందించారు.

# 14న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**-రాజీమార్గమే రాజామార్గం**
**-పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**


కబురు న్యూస్, రామగుండం డిసెంబర్, 11:



రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మంత్రి అంజవ్వ గణేష్





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Agriculture and Cooperation Department – Agricultural Market Committees – 5th Constitution of Agricultural Market Committee, Banswada, Kamareddy District– Notification – Issued.

AGRICULTURE AND COOPERATION (MKT-I) DEPARTMENT

G.O.Rt.No.884 Dated:11.12.2024,
Read the following:-

1. Memo No.5404/MKT.I(1)/2018-17, A&C(MKT.I) Dept., Dt:07.03.2024.
2. From DoAM, Hyderabad Lr.No.AGM-STRY-S-II/212068/2020, Dt:06.12.2024.

<<<0>>>

ORDER:-

In the reference 1st read above, the Government have fixed the reservations to the post of Chairmen of all AMC's in the State. Accordingly, the reservation to the post of Chairman of AMC, Banswada, Kamareddy District for 5th constitution is fixed as OC (Women).

2. In the reference 2nd read above, the Director of Agricultural Marketing, Hyderabad has submitted the panel of names for constitution of Agricultural Market Committee, Banswada, Kamareddy District.

3. Government after careful examination of the matter, hereby decide to constitute the Agricultural Market Committee, Banswada, Kamareddy District for a period of Two Years from the date of issue of this order or till further orders issued whichever is earlier.

4. Accordingly, the following notification shall be published in the next issue of the Telangana Extraordinary Gazette:

NOTIFICATION

In exercise of the powers conferred under Section 6(1) and also sub-section (1) and (2) of Section 5 of Telangana (Agricultural Produce and Live Stock) Markets Act, 1966 (Act 16 of 1966) as amended from time to time, the Government of Telangana hereby constitutes the Agricultural Market Committee, Banswada, Kamareddy District with the following members for a period of Two Years from the date of issue of this order or till further orders issued whichever is earlier.

| SL.No. | Name of and Father's Name S/Sri/Smt. | Proposed as |
|---|---|---|
| 1 | Mantri Anjavva, W/o Ganesh | Chairperson |
| 2 | Mohammed Abdul Khalique, S/o Abdullah | Vice-Chairman |
| 3 | Harijana Kamble Ashok, S/o Rama | Member |
| 4 | Tejavath Dhan Singh, S/o Dupa | Member |
| 5 | Jilcara Ramesh, S/o Anthaiah | Member |
| 6 | Abdul Akther, S/o Abdul Samad | Member |
| 7 | Gunnala Bhavana, W/o Chandrashekar | Member |
| 8 | Lingala Ganga Reddy, S/o Vital Reddy | Member |
| 9 | Dharavath Hajar Mal, S/o Rathan Singh | Member |
| 10 | Karrolla Mohan, S/o Mogulaiah | Member |
| 11 | Patlolla Kavitha, W/o Ravinder Reddy | Member |
| 12 | Edhuballe Nanda,S/o Gangadhar | Member |
| 13 | Pothulabogudo Yella Reddy,S/o Ganga Reddy | Member |
| 14 | Nagaluri Srinivas, S/o Narsimlu | Member |
| 15 | Chairman, PACS, Borlam | Member |
| 16 | District Marketing Officer, Kamareddy District | Member |
| 17 | Assistant Director of Agriculture, Banswada | Member |
| 18 | Chairman, Municipality, Banswada | Member |

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

M.RAGHUNANDAN RAO,
APC & SECRETARY TO GOVERNMENT.

To
The Commissioner, Printing, Stationary & Stores, Purchase (Printing Wing), Telangana State, Hyderabad for publication of notification in extraordinary issue of Telangana State Gazette.

PTO

కబురు న్యూస్ బాన్సువాడ డిసెంబర్ 11

బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మంత్రి అంజవ్వ గణేష్ ను నియమిస్తున్నట్లు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మహ్మద్ అబ్దుల్ కాలేక్ లతో పాటు నూతన పాలకవర్గ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నియామకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ సురేష్ షత్కర్, పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్యానికి అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

కబురు న్యూస్, నిజాంపేట్.




ఆరు గ్యారంటీల అమలు చేయాలని అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపుగా అక్రమ అరెస్టులు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శౌకత్ పల్లి తాండ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సబండ వర్గాలు ఊరురా తల్లి తెలంగాణ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చి సెక్రటేరియట్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అప్పటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే రెండు చేతులతో దండం పెట్టేలా ఉండేదని. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి నగలు లేకుండా బోసిపోయి నిరుపేదల కనిపిస్తుందన్నారు. తల్లి తెలంగాణ విగ్రహానికి సంబంధించిన నగలను ఆరు గ్యారెంటీ ల కోసం సీఎం రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టారని బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలదీస్తున్నామన్నారు. హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలను నీరుగార్చిందన్నారు. రైతులకు రుణమాఫీ కాక రైతుబంధు పడక ఇబ్బందులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని.. స్థానిక ఎన్నికలు సర్పంచ్, జెడ్పిటిసి,ఎంపీటీసీ,ఎన్నికలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదు అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలు కేసీఆర్ మళ్లీ రావాలని కోరుతున్నారన్నారు. స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పుంజుకొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందుతారన్నారు.
అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన మడవత్ దూరి,కొంతం రాజయ్య, అలాగే నమస్తే తెలంగాణ రిపోర్టర్ కట్ట ప్రభాకర్, తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున 15 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గోపరి నర్సింలు, సంగు స్వామి, మాజీ ఎంపీటీసీలు చింతల స్వామి,సుదర్శనం, మావురంరాజు,రాజు నాయక్, నరేందర్ నాయక్,నగేష్,పత్తి నాయక్, భాస్కర్ నాయక్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలు

**కబురు న్యూస్,రామగుండం డిసెంబర్ 11**

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలలో భాగంగా బుధవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని , కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం




తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1&2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 49 విభాగాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు షబ్బిరుద్దీన్, గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహా రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గీతా పారకునికి బిజేపి ఆద్వర్యంలో ఘన సన్మానం సన్మానం..



**కబురు న్యూస్, శంకర పట్నం డిసెంబర్ 11**

గీతా జయంతిని పురస్కరించుకొని బుధవారం శంకరపట్నం మండలం, కేశవపట్నం గ్రామానికి చెందిన గీతా ప్రచారకుడు, భూపతి శంకర్ లింగం ను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడారు భూపతి శంకర్ లింగం గీతా పటనదారి 18 పర్వాలు అనునిత్యం పటియిస్తూ గ్రామంలో ఆధ్యాత్మికత పెంపొందించుటకు కృషి చేస్తున్న భూపతి శంకర్ లింగం గీతా పట్టణం లో అనునిత్యం దైవ స్మరణ చేస్తాడని, గీతా జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాల్వాలతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ఎస్టి మోర్చ మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, శక్తి కేంద్రం రాసమల్ల శ్రీనివాస్, బొజ్జ సాయిప్రకాష్, గుర్రం శ్రీనివాస్, భక్తులు నాగభూషణం భూపతి, పార్ధసారథి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మొలంగూర్ లో ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు పంచాలి...

- ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి....
- రిలే నిరాహార దీక్ష చేపట్టిన గణేష్....
- దీక్ష విరంపజేసన సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు...
- దళిత, ప్రజా సంఘాల మద్దతు....

**కబురు న్యూస్, శంకరపట్నం డిసెంబర్ 11**

మొలంగూర్ గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకొని, ఇండ్లు లేని పేదలందరికీ పంచాలని డిమాండ్ చేస్తూ ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఆ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మోరె గణేష్ కు దళిత సంఘాల మద్దతు పుష్కలంగా బుధవారం లభించింది. రిలే నిరాహార దీక్ష శిబిరానికి చేరుకున్న, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, దళిత సంఘాల తాజా మాజీ సర్పంచులు కొండ్ర రాజయ్య, దాసారపు భద్రయ్య, సీనియర్ న్యాయవాది మోరె శ్రీనివాస్, దళిత ,ప్రజా, కుల, సంఘాల నాయకులు గణేష్ కు సంఘీభావం తెలిపి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం శంకర పట్నం మండలం ,మొలంగూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మోరె గణేష్







తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మీ పథకంలో మొలంగూర్ గ్రామంలోని703,378 సర్వే నంబర్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని గణేష్ పోరాటం చేస్తున్నాడని, అట్టి భూమిని సర్వే చేయించి ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేదల కోసం స్థలాన్ని కేటాయించాలని చట్టసభలకు ప్రాతినిధ్య వహించే నేతలతో పాటు, ఉన్నతాధికారులకు గణేష్ పేదల పక్షాన వినతి పత్రాన్ని అందించాడని, అధికార యంత్రాంగం నేటికీ స్పందించకపోవడంతో గణేష్ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో గుడిసెల నిర్మాణం కోసం గుడిసెల బాట పేరుమీద ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకులు ఉన్నతాధికారులు స్పందించి మొలంగూర్ గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని, ప్రభుత్వము స్వాధీనం చేసుకొని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,పేద బడుగు బలహీన వర్గాల ఇల్లు లేని జాగలేని పేదలందరికీ పంచాలని గణేష్ పేదల పక్షాన పోరాటం కొనసాగించడం అభినందనీయమని, గణేష్ విన్నపాలను, రిలే నిరాహార దీక్షతోనైనా ఇప్పటికైన పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే గణేష్ కు అండగా ఉండి ఆందోళనలను ఉధృతం చేస్తామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. మొలంగూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు పూర్తి సంఘీభావం తెలిపినట్లు హాజరైన నాయకులు తెలిపారు. గణేష్ చేపట్టిన ఒక్కరోజు గుడిసెల పోరాటం రిలే నిరాహార దీక్షను తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు సంఘీభావం తెలిపి గణేష్ కు నిమ్మరసం ఇచ్చి దీక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత సంఘ నాయకులు బొజ్జ రవి, ప్రజాసంఘాల నాయకులు మోరె సతీష్, బొజ్జ బిక్షపతి, దళిత, ప్రజా సంఘాల, వివిధ కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కనపర్తి కళాకారుల గ్రామ వేదిక కమిటీ నియామకం..



**కబురు న్యూస్, వీణవంక, డిసెంబర్ 11.**

వీణవంక మండలం కనపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక ఆధ్వర్యంలో గ్రామశాఖను బుధవారం రోజున ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా చుక్కల రవీందర్,ఉపాధ్యక్షుడిగా బొల్లు సదానందం,కర్నె తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లితిరుపతి,కోశాధికారిగా ముంజ రవీందర్ ను ఎన్నుకున్నట్లు జమ్మికుంట మండల కళాకారుల వేదిక అధ్యక్షుడు వేముల అశోక్,ఉపాధ్యక్షుడు రంగు లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారికి కళాకారులు సమాజంలో ఎదుర్కొన్నటువంటి ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.గ్రామ శాఖ కమిటీకి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బోల్ల కొమురయ్య,ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు,కోశాధికారి తాళ్లపల్లి సంపత్,సీనియర్ కళాకారులు హుస్సేన్ నాయి,పడాల సత్యనారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులు దేశం గర్వించే స్థాయిలో రాణించాలి..

– వీణవంక విద్యాధికారిణి శోభారాణి..

**కబురు న్యూస్, వీణవంక, డిసెంబర్ 11.**

వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మైదానంలో సీఎం కప్ ఆటల పోటీలను ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ శోభారాణి, హెచ్ఎం అశోక్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ నెల 10 ,11, 12 తేదీలలో క్రీడా పోటీలను మూడు రోజులపాటు ఆటలు కొనసాగుతున్నాయని, కబడ్డీ ,కోకో అథ్లెటిక్స్, వాలీబాల్ ,యోగ విభాగంలో క్రీడా పోటీలు జరగనున్నట్లు



వెల్లడించారు. వీణవంక మండలంలోని వివిధ గ్రామాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం జరుగుతుందని మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని మండల స్థాయి అధికారులు పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి, జిల్లా స్థాయిలో క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన..

– జమ్మికుంట ఎక్సైజ్ ఎస్ ఐ సౌమ్య..

**కబురు న్యూస్, వీణవంక, డిసెంబర్ 11.**





వీణవంక మండలం ఘన్ముక్ల మోడల్ స్కూల్ లో యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులకు,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ ఐ సౌమ్య మాట్లాడుతూ...ప్రస్తుతం ప్రపంచాన్ని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంశం మత్తు పదార్థాల వినియోగం అని అన్నారు . విద్యార్థులు మత్తుపదార్థాలకి బానిసలుకావొద్దని..మత్తుపదార్థాలకు బానిసలుగా మారవద్దని, యువత బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఎక్సైజ్

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి...

## మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్

**కబురు న్యూస్, జమ్మికుంట డిసెంబర్ 11 ...**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని12, 23, 24, 25,26, 27 పలు వార్డులలో స్వయంగా కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్





పర్యటించారు. సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు విధిగా ప్రతి దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి సర్వే పనులు అన్ లైన్ లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని ఆదుకున్న మాజీ జడ్పిటిసి

**కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 11.**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న చంద్రశేఖర నరేందర్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలిసిన వెంటనే మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయం చేయడం జరిగింది. అనంతరం స్థానికులు మృతుడికి ఇద్దరు చిన్న పిల్లల ఉన్నారు వారి గురించి ఆలోచించాలని కోరగా వెంటనే స్పందించి తప్పకుండా న్యాయం చేస్తానని తెలపడం జరిగింది.



# కాల్చొద్దు.. కలియదున్నండి....

**– వరి కొయ్యల దహనంతో నేలకు, పర్యావరణానికి తీవ్ర అనర్థాలు**

**– స్పష్టం చేస్తున్న నిపుణులు రైతుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ కార్యాచరణ....**

**కబురు న్యూస్, జమ్మికుంట డిసెంబర్ 11.....**
జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఆబాది గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే కొయ్యలను రైతులు దహనం చేస్తున్నారు. గత రెండేళ్లుగా ఊరూరా ఇదే ప్రక్రియ జరుగుతోంది. వరికోతలకు యంత్రాలను వినియోగిస్తుండడంతో.. పొలాల్లో ఎత్తయిన కొయ్యలు మిగిలిపోతున్నాయి. రెండో పంట వేసేందుకు వీలుగా.. వాటిని రైతులు తగలబెడుతున్నారు. దీంతో భూమిలో సేంద్రియ కర్బన శాతం తగ్గి.. కొంతకాలానికి నిస్సారంగా మారుతుందని



నిపుణులు చెబుతున్నారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం వల్ల 10 కిలోల కార్బన్మోనాక్సైడ్ తో పాటు 1400 కిలోల కార్బన్డయాక్సైడ్ గాలిలో కలుస్తోందని.. దీంతో వాయు కాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కారణాలు నష్టాలు

యంత్రాలు.. వరిని మొదలు భాగంలో కాకుండా 300 సెంటీమీటర్ల ఎత్తుతో కోస్తున్నాయి. దీంతోపాటు గడ్డి అక్కడే పడిపోతోంది పశువుల మేత కోసం ఎండుగడ్డిని, కట్టలు కట్టే ప్రక్రియ సరిగా సాగక 50 శాతం పొలంలోనే ఉండిపోతోంది. ఎకరాకు 2 టన్నుల మేర అలా పొలంలో మిగిలిపోతోంది. ఈ తరుణంలో అధిక శాతం రైతులు గడ్డిని, కొయ్యలను తగలబెడుతున్నారు. కొయ్యల దహనం వల్ల తదుపరి పంట సీజను సాగు సజావుగా సాగుతుందని బావిస్తున్నారు.. వరికొయ్యలను కాల్చే సమయంలో మంటలు చుట్టుపక్కల పొలాలకు అంటుకుంటున్నాయి. ఇతర పంటలకు నష్టం వాటిల్లుతుంది. రైతులు ప్రమాదాల భారిన పడుతున్నారు. గత ఏడాది ఒక రైతు చనిపోయారు.

### నిపుణులు ఏం చెబుతున్నారంటే...

ఢిల్లీలో చలికాలంలో తీవ్రమవుతున్న వాయు కాలుష్య సమస్యకు వచ్చిన పంజాబ్, హరియానా రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడమే కారణమనే విషయం తెలిసిందే. రాష్టంలోనూ ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. భూసారం తగ్గడంతో పాటు.. నేల పొరల్లో తేమశాతం అవిరై దిగుబడులపై ప్రభావం పడుతుందని స్పష్టంచేస్తున్నారు. "వరిని కోసిన వెంటనే నేలలో మిగిలిన తేమను ఉపయోగించుకొని దున్నడం వల్ల కొయ్యలు మట్టిలో కలిసి కుళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో నేలలో పగుళ్లు వచ్చి.. వర్షపు నీరు నేలలోకి ఇంకుతుంది. తద్వారా నేల కోతకు గురికాదు. తదుపరి నాట్లు వేయడానికి ముందు దమ్ము చేసేటప్పుడు.. ఎకరాకు 50 కిలోల సూపర్ పాస్ఫేట్ వేయడం వల్ల కొయ్యలు తొందరగా కుళ్లి సేంద్రియ పదార్థంగా మారుతుంది. దీంతో దిగుబడి సైతం పెరుగుతుంది. టన్ను వరిగడ్డి పెరగడానికి భూమి నుంచి 6.2 కిలోల నత్రజని, 11 కిలోల భాస్వరం, 16.9 కిలోల పొటాషియంతో పాటు సూక్ష్మపోషకాలు అవసరం వరికొయ్యలను భూమిలో కలిపిదున్నడం వల్ల ఈ పోషకాలన్నీ తిరిగి నేలకు చేరతాయి. లేదంటే పంట వ్యర్థాలను కంపోస్ట్ పద్ధతితో సేంద్రియ ఎరువుగా మార్చవచ్చు" అని వ్యవసాయ శాస్త్రవేత్త ప్రభాకర్ రెడ్డి వివరించారు.

### రైతులకు అవగాహన కల్పిస్తాం

రైతులు వరి వంట కోశాక.. కొయ్యలను కాల్చడం అన్ని విధాల నష్టదాయకం. వరి కొయ్యలు భూమిలో కుళ్ళి పోయేలా కలియదున్నాలని అవగాహన కలిపిస్తున్నాం .
ఈ కార్యక్రమంలో రైతులు కొమురయ్య, రవీందర్, విద్యార్థినిలు వాసవి, ప్రవళిక ,మౌనిక,నవ్య, నిషిత,పావని,ప్రగతి , సాత్విక పాల్గొన్నారు.

## ఆపన్నహస్త కోసం ఎదురు చూస్తున్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**– మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**

**కబురు న్యూస్, వేములవాడ డిసెంబర్ 11...**
వేములవాడ, అంబేద్కర్ నగర్ కు చెందిన గాజుల గణేష్ సౌమ్య దంపతులు. కూలి పని (సెంట్రింగ్) చేసుకుంటూ జీవినం సాగిస్తున్న క్రమంలో నిరుపేద కుటుంబానికి పెద్దకష్టం వచ్చింది. వీరికి మొదటి సంతానంలో ఇద్దరు కవలలు (ఆడపిల్లలు) జన్మించారు. ప్రస్తుతం వారి



యొక్క ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉంది. చిన్నారుల యొక్క ఊపిరితిత్తులో ఇన్ఫెక్షన్ ఉందని డాక్టర్లు చెప్పినట్లు, వారికి ఇరువురికీ రోజు వారి హస్పిటల్ బిల్లు దాదాపు 25000/- రూల వరకు ఖర్చు అవుతుందని నిరుపేద కుటుంబానికి మీవంతు ఏదైనా తోచిన సాయం అందించండి అని వారి సన్నిహితులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి సమాచారం అందించడంతో ట్రస్టు, ఇతర వాట్సప్ గ్రూపులలో పోస్టు చేయడంతో దాతలు స్పందించి 16050 రూపాయలు, వెంకట రమణ స్కూల్, వేములవాడ 2000 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 2116 రూపాయలు అందించడంతో మొత్తం 18166/- రూపాయల చెక్కు చిన్నారుల తండ్రి గణేష్ గారికి అందజేయ డం జరిగిందని, ఇంకా ఎవరైనా దాతలు మానవతా దృకృథంతో సహకారం అందించే దాతలు ట్రస్టు గూగుల్ పే/ఫోన్ పే నం. 89855 88060 కు అందించినట్ల యితే వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, నక్క వేణు, నంది సాయికుమార్, గొండ ప్రసాద్, వొడ్యాల సందీప్, ప్రసాద్, మిరియాల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్



**కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 11.**
సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హోదాలలో పనిచేస్తూ, పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా ఎస్వోటు జియం గుంజపడుగు రఘుపతి అన్నారు.
రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల్లో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు బుధవారం నాడు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయం నందు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి, ఆ హోదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 16 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనంతో పాటు, భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) 2024 గ్రాండ్ ఫినాలే ప్రారంభోత్సవం

**కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 11**
స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) 2024 గ్రాండ్ ఫినాలే – సాఫ్ట్‌వేర్ ఎడిషన్ తెలంగాణలోని శంషాబాద్ లో ఉన్న వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రఖ్యాత కార్యక్రమాన్ని మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ (ఎంఐసీ) ఏఐసీటీఈ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన యువ ఆవిష్కర్తలు తమ సృజనాత్మక పరిష్కారాలను ప్రదర్శించేందుకు ఇది వేదికగా మారింది. ఈ కార్యక్రమం పాటల సమర్పణ, దీపప్రజ్వలనతో ప్రారంభమైంది. నోడల్ పీఓసీలు డాక్టర్ జే. కృష్ణ చైతన్య, డాక్టర్ జీ. శ్రీనివాసులు మరియు నోడల్ సెంటర్ హెడ్ డాక్టర్ జే. వి. ఆర్. రవీంద్ర స్వాగతం పలికారు. డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ, ఎస్ఐహెచ్ వంటి కార్యక్రమాలు యువత ఆవిష్కరణలను వినియోగించి సమాజ, పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి తగిన వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఎల్టీఐ మైండ్ ట్రీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, నోడల్ సెంటర్ హెడ్ (ఏఐసీటీఈ & ఎంఐసీ)యోగేష్ టోపాలే మాట్లాడుతూ యువత సృజనాత్మకతకు అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. శ్రీ సుధీర్ జోసఫ్, ఇంకోయిస్ సైంటిస్ట్ G, హ్యాకథాన్ లక్ష్యాల గురించి






వివరించి, ఆవిష్కరణలను ప్రాక్టికల్ అప్లికేషన్లుగా మార్చడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్య అతిథి, ఏఐసీటీఈ అడ్మినిస్ట్రేషన్ బ్యూరో డైరెక్టర్ మనుశ్రీ గుజ్జు మాట్లాడుతూ ఈ కార్యక్రమం దేశానికి ఉపయోగకరమైన ఆవిష్కరణలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. హ్యాకథాన్ ద్వారా భారత యువత సాంకేతికతలో ప్రగతిని సాధిస్తున్నారని యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ బి. జె. రావు, ప్రశంసించారు. కేంద్ర స్థాయి ప్రారంభోత్సవంలో, ఏఐసీటీఈ వైస్ చైర్మన్ డాక్టర్ అభయ్ జెరే హ్యాకథాన్ విధివిధానాలను వివరించి, యువతలో సమస్యల పరిష్కార సంస్కృతిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని చెప్పారు. ఏఐసీటీఈ చైర్మన్, ప్రొఫెసర్ టి. జి. సీతారామ్ పాల్గొని, ఎస్ఐహెచ్ ద్వారా దేశం సాంకేతికతలో ముందంజలో ఉందని ప్రశంసించారు. గోద్రెజ్ అప్లయెన్సెస్ అధికారి శాంత్ రంజన్ పరిశ్రమల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ కుమార్, భారత సాంకేతిక నైపుణ్యాలను మెచ్చుకున్నారు. ఇతర ముఖ్య అతిథులు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ యువత సృజనాత్మకతను ప్రోత్సహించడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ నోడల్ సెంటర్‌లో ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ అందించిన 6 కీలక సమస్యలపై పరిశీలన జరుగుతోంది. ఈ సమస్యల మూల్యాంకనంలో ఇంకోయిస్ భాగస్వామిగా ఉంది. మురుగు ప్రవాహాల గుర్తింపు, డేటా ఇంటెగ్రిటీ, మెరుగైన సముద్ర పరిజ్ఞానంపై గేమిఫైడ్ లెర్నింగ్ వంటి అంశాలపై పాల్గొనేవారు తమ పరిష్కారాలను అందిస్తారు. ఈ రెండు రోజుల కార్యక్రమం దేశ భవిష్యత్తును మెరుగుపరిచే సాంకేతిక పరిష్కారాలను వెలికితీసేందుకు దోహదం చేస్తుంది.

## జి.యం.కార్యాలయంలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం

**కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 11.**
సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.
సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 & ఏ.పీ.ఏ ఏరియా జి.యం. కార్యాలయ ఉద్యోగులకు బుధవారం నాడు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని



అన్నారు. జి.యం. కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం ఉంటుందని, గనుల కార్యకలాపాలకు సంబంధించి దిశా నిర్దేశం జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల ద్వారా జరుగుతుందని, కావున హోదాకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్ర శేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, బి.వి.సత్యనారాయణ, నాగేశ్వరరావు, కె.ఐలయ్య, రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంట్లో సమస్యలు ఉంటాయి

కబురు సినిమా డిసెంబర్ 11..

విషయాన్ని సెన్సేషనల్ చేయకండి అంటూ విష్ణు విజ్ఞప్తి ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే ఈ విషయంపై తాజాగా మోహన్ బాబు పెద్ద కొడుకు మంచు విష్ణు స్పందించాడు. ప్రతి ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు పరిష్కారం అవ్వాలని పెద్దలు కోరుకుంటారు. ఈ విషయంలో ఎవరో ఒకరు తగ్గుతారు అనేది ఒక హోప్ ఉంది. ఈ విషయంపై మాట్లాడటానికి చాలా ఎమోషనల్ అవుతున్నాను. మా నాన్న ఏదైనా తప్పు చేసి ఉంటే అది మమ్మల్ని విపరీతంగా ప్రేమించడం. నేను మీడియా మిత్రులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. ఈ విషయాన్ని సెన్సేషన్ చేయకండి. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకువెళ్లడం కరెక్టే కానీ కొంతమంది వారి లిమిట్స్ దాటి వ్యవహరిస్తున్నారు. దీని వలన మా అమ్మ ఆస్పత్రిలో చేరింది. ఇంటికి పెద్ద కొడుకుగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో మా నాన్నకు కూడా గాయాలు అయ్యాయి. నేను కన్నప్ప పోస్ట్ ప్రోడక్షన్ వర్క్ కోసం అమెరికాలో ఉన్నప్పుడు ఇంట్లో గొడవ జరుగుతుందని నాకు ఫోన్ వచ్చింది. ఈ విషయం తెలియగానే అన్నీ ఆపుకోని వచ్చేశాను. కుటుంబం ఇంపార్టెంట్. నిన్న మార్నింగ్ ఇక్కడికి వచ్చాను. నేను లేని మూడు నాలుగు రోజుల్లో ఇంత జరిగింది. నిన్న జరిగిన ఘటనలో ఒక రిపోర్టర్‌కు గాయలు అయ్యాయి. ఇది అనుకోకుండా జరిగింది. ఉద్దేశపూర్వకంగా ఎవరిని హర్ట్ చేయాలి అనుకోలేదు దయచేసి మా నాన్నపై దుష్ప్రచారాలు చేయొద్దు

# పెళ్లికి సిద్ధమైన సమంత

## 2025 ప్రేమించే భాగస్వామి అంటూ పోస్టు

కబురు సినిమా డిసెంబర్ 11..

స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు.






# ప్రేమికురాలిగా రుక్మిణి

కబురు సినిమా డిసెంబర్ 11..

'నా సముద్రానివి నువ్వు' అంటూ 'సప్త సాగరాలు దాటి' చిత్రాల్లో మనసును హత్తుకునే నటనతో మెప్పించింది అందాల తార రుక్మిణీ వసంత్ . ప్రస్తుతం వరుస అవకాశాలతో జోరు చూపిస్తున్న ఆమె... 'ఏసీఈ' చిత్రంతో తమిళంలోకి అడుగుపెడుతోన్న సంగతి తెలిసిందే. రుక్మిణి, విజయ్ సేతుపతి జంటగా నటిస్తున్న చిత్రమిది. ఆరుముగ కుమార్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. మంగళవారం రుక్మిణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని ఆమె పాత్రను పరిచయం చేస్తూ.. ఓ వీడియోను పంచుకుంది చిత్రబృందం. ఇందులో చిరునవ్వులు చిందిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోందామె. ఇందులోరుక్మిణి.. విజయ్ ప్రియురాలిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రైమ్ కామెడీ చిత్రంలో యోగిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. త్వరలో ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది చిత్రబృందం.

# అభిమానులకు అజిత్ విజ్ఞప్తి

కబురు సినిమా డిసెంబర్ 11..



తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించుకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాకు 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.

# బన్నీ నా బంగారం : రాజేంద్రప్రసాద్

కబురు సినిమా డిసెంబర్ 11..

అల్లు అర్జున్ నటించిన పుష్ప చిత్రంపై నటకిరీటి రాజేంద్రప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మ్యాగీ దర్శకత్వంలో శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ హరికథ . ఇందులో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సిరీస్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గోన్న నటకిరీటి మాట్లాడుతూ.. కలియుగంలో వస్తున్న కథలు చూస్తున్నారు కదా.. నిన్న కాక మొన్న చూశాం.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు పుష్ప 2 ది రూల్ మూవీని ఉద్దేశించి చేసినవే ఈ వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం ముదరడంతో తాజాగా క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. బన్నీ నువ్వు నా బంగారం లవ్ యూ అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. నేను పుష్ప సినిమాపై నెగిటివ్‌గా మాట్లాడానని వచ్చిన వార్తలు చూసి నవ్వుకున్నాను. ఇన్ని సంవత్సరాలుగా ఒక్క వివాదం లేదు కాదా కొత్తగా ఇది వచ్చింది అంటూ ఎంజాయ్ చేశాను. కానీ ఇది చేసింది ఎవరో కానీ వాడికి ఒక్కటే చెబుతున్నాను. అది అల్లు అర్జున్‌ను ఉద్దేశించి అనలేదు. వాడు నా కొడుకు లాంటి వాడు అంటూ చెప్పుకోచ్చాడు.





Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com